# చతుర్ముఖ పారాయణం



ఎస్. వేణుగోపాల్

ఆంధ్రులకు ఇష్టమైన రుచి —ఆవకాయ.

మరి అభిరుచి —చతుర్ముఖ పారాయణం.

అందుకేనేమో నా మిత్రులు అదే పారాయణానికి అలవాటు పడిపోయారు.

అందులో నేను ప్రేక్షకుడిని మాత్రమే కాబట్టి ఆ పారాయణాన్ని గురించి మాట్లాడే అధికారం నాకు లేదు.

అదేమిటో తెలిసిందే అయినా అదేదో రామాయణ, మహాభారత, భాగవతాల్లాంటిదేమోనని తెలియని వారు ప్రశ్నిస్తే నేను తప్పక జవాబు చెప్పుకోవాలి.

అందుకే 'అయ్యా ! చతుర్ముఖ పారాయణమంటే మీరు అనుకుంటున్నట్లుగా అవేవీ కావు. కేవలం టైమ్‌పాస్ కోసం ఆడే పేకాటకే ఆ ముద్దు పేరు పెట్టుకున్నారు. కనుక మీరేమీ భయపడిపోకండి' అని ముందే చెప్పేసుకుంటున్నాను.

'మరి ఇక్కడి చతుర్ముఖులు ఎవరు ?' అనే ప్రశ్న తలెత్తే అవకాశం ఉంది.

అందుకే వాళ్ళని కూడా పరిచయం చేసేస్తే ఓ పని అయిపోతుంది.

రామం —ఓ ప్రైవేట్ కంపెనీలో సేల్స్ రిప్రె జెంటేటివ్.

బ్రహ్మం —అదే కంపెనీలో ఒక చిన్న సైజు ఆఫీసర్.

రాజు స్టేట్ గవర్నమెంటు ఉద్యోగి.

రావ్ —సెంట్రల్ గవర్నమెంటు ఉద్యోగి.

మరి నా పేరు కూడా చెప్పేస్తే ?

ఉహు. థ్రిల్ ఉండదు. కనుక మాటల మధ్య లోనే కనుక్కుందాం. ఓకే !

వీళ్ళందరి సమావేశ కేంద్రం నా గది. అందుకే గత్యంతరం ఉన్నా లేకపోయినా వాళ్ళ ప్రక్కనే కూర్చుంటాను.

ఆ రోజు —

శుక్రవారం.

ఆ తరువాతి రోజు సెకండ్ సాటర్ డే.

అందువల్ల అందరికీ కావలసినంత తీరిక.

ఎందుకో అందరూ ఆలస్యంగా గదికి చేరుకు న్నారు. సరే ! మాటల మూటలు ఎలాగూ రెడీగా వుంటాయి కదా !

"ఓరేయ్ యీడియెట్స్, నేనో మాట చెప్తాను. వింటారా?" అడిగాను.

"చెప్పు —నీ వాక్కు వేద వాక్కుగా భావి స్తాను" అన్నాడు రామం.

"ఆఁ ఏం లేదు. యివ్వాళ మీ రందరూ వెంటనే మీ మీ ఇళ్ళకు వెళ్ళిపోయి మీ వాళ్ళకు సర్ప్రైజ్ ఇవ్వండి. అంతే !" అన్నాను.

"చాల్లేవోయ్ ! ఇది నీ సలహానా ? దబాయిం చాడు బ్రహ్మం.

"అదేం కాదు. మీ మంచికే చెప్పాను" అన్నాను.

"సర్లే ! మా బాగోగులు నువ్వేం పట్టించుకోకు. నీ కిష్టం లేకపోతే వెళ్ళిపొమ్మంటే మాత్రం వెంటనే వెళ్ళిపోతాం. అంతే!" అన్నాడు రావ్.

"ఒరే ! ఒరే !" నాకు నిజంగానే బాధ కలి గింది.

"అదేం లేదు లెండిరా. పోనీ కనీసం ఇవాళ ఒక్క రోజు కాస్త సరదాగా టైమ్‌పాస్ చేద్దాం" అన్నాను.

"ఎలా?" అన్నాడు రాజు.

"ఆఁ, ఏం లేదు సరదాగా జోక్స్ చెప్పుకుం దాం" అన్నా.

"ఓకే ! రైట్ !" అన్నాడు బ్రహ్మం.

"రైట్ ! అన్నావుగా. నువ్వే మొదలుపెట్టు" అన్నాడు రామం.

"నాకు పెద్దగా జోక్స్ రావుగాని ఒరే ఒక చిన్న పజిల్ వదులుతాను. అదీ విత్ యువర్ పర్మిషన్ !" అన్నాడు బ్రహ్మం.

"సరే ! ఏదో ఒకటి ఏడువు. ముందు స్టార్ట్ !" అన్నాడు రావ్.

"ఆఁ... ఆఁ... అంత కోపం వద్దు బ్రదర్. పజిల్




"అదేంటోగానీ... నువ్వు సెలక్ట్ చేసిన చీర మావిడకి ఇట్టే నచ్చిందోయ్" అన్నాడు సుబ్బారావు పక్కింటి అప్పా రావుతో.

"ఆఁ... ఏవుందిలే నీ పెళ్ళికి ముందు చాలా సాయంత్రాలు షాపింగ్ ఎంచక్కా గడిపేవాళ్ళమోయ్" అని నాలుక కరుచుకున్నాడు అప్పారావు.

శ్రీనివాస్‌రెడ్డి
దోమలగూడ

జాగ్రత్తగా పరిశీలించండి. "సీత ... చీర కట్టుకుని ... పెళ్ళికి వెళ్ళింది" దీన్ని పూరించండి."

"ఓస్ ! అంతేనా ? నేను చెప్తాను కాసుకో ! 'సీత ఎర్ర రంగు చీర కట్టుకుని రజని పెళ్ళికి వెళ్ళింది' యామై కరెక్ట్ ?"

"కరెక్ట్ !" అన్నాడు రాజు.

"యా ! కరెక్ట్ ! ఎర్ర రంగు కాకపోతే పసుపు రంగు. రజని పెళ్ళికి కాకపోతే హారతి పెళ్ళికి. అంతే అన్నాడు రావ్. ఎంతో తేలికగా.

"కానీ నేను మాత్రం 'కరెక్ట్ !' అనను. 'యా !' అనను. మీ వర్షన్ రాంగ్ అని మాత్రం చెప్తాను" అన్నాడు బ్రహ్మం.

"మేము ఒప్పుకోము" అన్నారు మిగతా వాళ్ళంతా ఏక కంఠంతో.

"సరే ! దీన్ని సాల్వ్ చేసి చూపిస్తాను. అప్పుడు మాత్రం మీరు నోరు మూయక తప్పదు" అన్నాడు బ్రహ్మం.

"ఓకే ! ఓకే ! ముందు సాల్వ్ చేసి చూపించు."

"కొంచెం ఆలోచిస్తే చాలు. చూడండి మరి. మొదటి గది చూద్దాం. సీత తరువాత చుక్కలు న్నాయి. రెండవ గదిలో గీత వుంది. అంటే వాక్యం ఈ విధంగా పూర్తవుతుంది. "సీత చుక్కల చీర కట్టుకుని గీత పెళ్ళికి వెళ్ళింది" ఓకే ! అగ్రీడ్?"

"యా!" అన్నారందరూ.

"మరి యిప్పుడు నీ టర్న్" బ్రహ్మం రావ్ వైపు చూశాడు.

"నేను రెడీ !" అన్నాడు రావ్.

"మరి స్టార్ట్ చెయ్యి."

మా హిస్టరీ టీచర్ మంగపతి. ఆయన ఒక సైకో. ఎప్పుడూ విద్యార్థుల్ని ఆటపట్టించడమే వృత్తిగా పెట్టుకున్నాడు. దానివల్ల పాఠాలు పూర్తి కాకపోయేసంగతి అటుంచి అందరూ అయన ప్రవర్తనకు ఏదో ఒక విధంగా బలవుతూండేవారు. మా క్లాసులో రవి అనే కుర్రాడు చేరాడు కొత్తగా. ఒక రోజు ఆయన వాడిని నిలబెట్టి "అదెక్క డుందో చెప్పు, ఇదెక్కడుందో చెప్పు" అంటూ ప్రశ్నలు వేశాడు. వాడు మాత్రం తొణక్కుండా, బెణక్కుండా "మాస్టారూ ! ఇంకా ఈ పాఠాలు మీరు చెప్పినట్టు లేదు" అన్నాడు. దానికి ఆయన "వెధవ ! ఇంతమాత్రం తెలియకపోతే ఎట్లా బతుకుతావోయ్ ! ఆఁ!" అని వెక్కిరిం చాడు. అంతేకాని తను వేసిన ప్రశ్నలకు జవాబు మాత్రం ఏం మాట్లాడకుండా తలవంచుకు న్నాడు. ఆ తర్వాత మాత్రం ఆయనను ఎలా దెబ్బకొట్టాలా అని ఆలోచించడం మొదలుపె ట్టాడు. ఒక రోజు వాడికి బ్రహ్మాండమైన విషయం తెలిసింది. దాన్ని వాడు మనసులోనే వుంచుకు న్నాడు. ఒక రోజు ఆయన మళ్ళీ వాడిని ప్రశ్నిం చడానికి పూనుకున్నాడు.

ఈసారి వీడు లో స్వరంతోనే "మాస్టారు నేను దీనికి జవాబిస్తాను. కానీ మీరు ఈ ప్రశ్నకు జవా బివ్వగలరా ?" అని ఎదురు ప్రశ్న వేశాడు.

బిత్తరపోయిన ఆయన "సర్లేవోయ్ ! విసురు. నేను కూడా చూస్తాను" అన్నాడు.

"ఏమీ లేదు మాస్టారు. మీరు మీ ఇంటి నుంచి బయటికి వచ్చాక ఏమవుతుందో చెప్పగలరా ?" అని అడిగాడు.

"ఏమవుతుందేమిటి ? మహా అయితే మా ఆవిడ తలుపు వేసుకుంటుంది. అంతే !" అన్నా డాయన.

"అదేం కాదు" అన్నాడు వీడు.

"మరి చెప్పేడువు" అన్నాడాయన కోపంతో.

'మాత్రం తెలియకపోతే ఎలా మాస్టారూ'

"సరే ! నాకు తెలియదు ! నువ్వు చెప్పేడ వచ్చు కదా!" అన్నాడు ఆయన వెటకారంగా.

"చెప్తాను మాస్టారు —ఏమీ అవదు. మీరు బయటికొచ్చిన పది నిమిషాల తర్వాత తలుపు తెరుచుకుంటుంది. మీ వీధిలో జులాయిగా తిరిగే రంగడు మీ యింట్లోకి దూరిన ... ఆ తర్వాత మళ్ళీ తలుపు మూసుకుంటుంది. అంతే !" అన్నాడు రావ్.

ఆయన ముఖంలో ఉన్న రక్తమంతా ఉన్న ట్లుండి ఇంకిపోయింది. ఆ తర్వాత మళ్ళీ ఆయన ఎవరినీ పీడించుకుని తినలేదు.

"అంతా బాగానే ఉంది. మన ప్రేక్షక మహాశ యుడు విశ్వం ఇంకా ఏమీ చెప్పలేదు. ఈసారి విశ్వానికే ఛాన్స్ !" అన్నాడు రావ్.

"సరే ! తప్పుతుందా ? చెప్తాను" అన్నా న్నేను.

"ఆంధ్రదేశంలోని ఒక ఊళ్ళో 'వెంగళప్ప' అనే ఒక బలశాలి ఉండేవాడు. వాడెంత అమాయకుడంటే వాళ్ళమ్మనే వాడికి 'వెంగళప్ప' అని పేరు పెట్టింది. కేవలం బలం మీదనే పెరిగిన వాడికి మిలటరీలో ఉద్యోగం వచ్చింది. వాళ్ళమ్మ చనిపోవడానికి ముందే వెంగళప్పను ఓ ఇంటి వాడిని చేసి పోయింది. పెళ్ళయిన వెంటనే వెంగళప్పకు సరిహద్దుల్లోకి ట్రాన్స్‌ఫర్ అయిపోయింది. వాడి పెళ్ళాం మాత్రం చస్తే సరిహద్దుల్లోకి రానని, ఆంధ్రదేశం వదిలే ప్రసక్తే లేదని తేల్చిపారేసింది. "సరే ! నువ్విక్కడే వుండు. నే నొక్కడినే అక్కడికి వెళ్తాను" అని చెప్పేసి డ్యూటీలో చేరిపోయాడు.

ఒక సంవత్సరం గడిచిపోయింది. రెండవ సంవత్సరం పూర్తవుతుండగానే ఉత్తరం వచ్చింది. అందులో సారాంశం "వెంగళప్ప మొదటి సంతానానికి తండ్రయ్యాడని, అందువల్ల వచ్చి చూసి వెళ్ళవలసిందని కమాండెంట్‌కు ఆర్జీ పెట్టుకున్నాడు. కానీ లీవ్ గ్రాంట్ కాలేదు.

మళ్ళీ ఇంకో సంవత్సరం గడిచిపోయింది. ఈసారి మళ్ళీ ఊరికి ఉత్తరం వచ్చింది. "వెంగళప్ప రెండవ సంతానానికి తండ్రయ్యాడని — కనుక ఈసారి అయినా తప్పక వచ్చి వెళ్ళవలసింది" అన్నది సారాంశం. మళ్ళీ లీవ్ రిజెక్ట్ అయ్యింది. వెంగళప్ప అగ్గి మీద గుగ్గిలం అయ్యాడు. ఈసారి ఘాటయిన మాటలతో ఆర్జీ పెట్టుకున్నాడు. అందులోని సారాంశం "మూడేళ్ళయినా లీవ్ గ్రాంట్ చెయ్యకపోవడం అన్యాయమని, ఇద్దరు పిల్లలు పుట్టాక కూడా వాళ్ళను చూడనివ్వలేకపోవడం మహాపాపమని చివర్న "ఈసారి లీవ్ గ్రాంట్ చెయ్యకపోతే వాళ్ళు తిన్నగా నరకానికే వెళతారని" కూడా రాశాడు. ఈసారి కమాండెంట్ వెంగళప్పను ఇమ్మీడియెట్‌గా లీవ్ మీద ఇంటికి పంపించాడు. "ఇంతకీ మీకీ కథ అర్థమయ్యిందా ?"

"మేమేమైనా వెంగళప్ప అన్నయ్యల మనుకున్నావా?" అని అడిగాడు బ్రహ్మం.

"సరే ! ఇంకెవరు మొదలు పెడతారు ?" అన్నాడు రావ్.

"ఈసారి చాన్స్ రాజుకిద్దాం" అన్నాడు బ్రహ్మం.

"అబ్బే ! నాకు పెద్దగా జోక్స్ రావు" అన్నాడు రాజు.

"అదేం కుదరదు. చెప్పాలంటే ! తప్పదు" అన్నాడు బ్రహ్మం.

"ఒకే ఫ్రెండ్స్ చెప్తాను. కానీ ఇందులో నవ్వేందుకు ఏమీ లేదు అంటే మాత్రం నేనూరుకోను" అన్నాడు రాజు.

"అదంతా మేము చూసుకుంటాంలే. కానీయ్ ముందు" అన్నాడు రావ్.

(అ) భాగ్యనగర్‌లో ఉన్న డైరెక్టరేట్ కార్యాలయాల్లో అదొకటి. అందులో సహజంగానే తెలివైన వారు, తెలివి లేనివారు వుంటారనేది వాస్తవం. అయితే ఇక్కడ ఒక చిన్న సవరణ అవసరం. అన్ని కార్యాలయాల్లో కంటే ఈ కార్యాలయంలో అతి తెలివి ఉన్న వారి సంఖ్య కొంచెం ఎక్కువే ! ఈ కథకు వీళ్ళే మూల పురుషులు.

ఒకసారి సహజంగానే జరిగే ఉద్యోగుల సెక్షన్స్ మార్పిడి సమయంలో కొంత మంది అతి తెలివి వున్న ఉద్యోగులు 'లోన్స్' సెక్షన్‌లోకి మార్చబడ్డారు. యిక అక్కట్నించి మొదలయ్యింది పసందయిన నాటకం.

ప్రతి సంవత్సరం సచివాలయంలేని శాఖలు స్కూటర్ లోన్స్ తమ తమ డైరెక్టరేట్‌లకు విడుదల చేస్తుంటాయి. అయితే స్వార్థం అనేది నిలువెత్తున పొంగిపొర్లుతూ వుంటే ఆ లోన్స్ ఉప కార్యాలయాలకు చేరకుండా డైరెక్టరేట్‌లోని ఉద్యోగులే వాటిని పంచుకుని ఉప కార్యాలయంలోని తోటి ఉద్యోగులకు మొండి చెయ్యి చూపేవారు.

కొంత కాలం తరువాత ఈ విషయం సచివాలయంలోని ఆర్థిక శాఖకు తెలిసిపోయింది. అప్పట్నుంచి ఏ లోన్ విడుదల చేసినా డైరెక్టరేట్‌కు, దాని ఉప కార్యాలయాలకు 30 : 70 నిష్పత్తిలో పంపకం జరగాలని నిర్దేశిస్తూ ఉత్తర్వులు జారీ చెయ్యడం మొదలయ్యింది. ఈ విధంగా మూడో, నాలుగో స్కూటర్ లోన్స్‌ను అనుమతి మంజూరు చేస్తే ఆదేశించిన నిష్పత్తి ప్రకారం స్కూటర్ లోన్స్ డైరెక్టరేట్‌కు, దాని ఉప కార్యాలయానికి పంచేవారు.

ఒక సంవత్సరం ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు వల్ల ఆ డైరెక్టరేట్‌కు ఒక స్కూటర్‌కు లోన్ సాంక్షన్ అయ్యింది. ఇక దీని పంపకం విధానం చూడండి.

లోన్స్ సెక్షన్ సీ. అ. రంగనాథం. పర్యవేక్షకుడు రామనాథం.

"గురువుగారు, ఈసారి ఒకే స్కూటర్‌కు లోన్ విడుదలయ్యింది. ఎవరికిద్దాం?" అన్నాడు రంగనాథం.

"అబ్బే ! మనం డెసీషన్ తీసుకోవడానికి వీలు లేదు. ఇదతి చాలా చిక్కు సమస్య. విడుదల చేస్తూ ఇచ్చిన ఉత్తరం ఫైల్‌లో ఉంచి నోట్ బుక్ మీద పడెయ్యి. దాని సమస్యను ఎలా పరిష్కరించాలో నేను చూసుకుంటాను" అన్నాడు రామనాథం.

"ఒకే గురువుగారు" అంటూ రంగనాథం చెప్పినట్లు చేశాడు.

రామనాథం ఆ రోజు సాయంత్రం ఆఫీసు వదిలాక ఎంతో నిదానంగా ఆలోచించి నోట్ ఫైల్ సిద్ధం చేశాడు.

అందులో ఇలా ఉంది.

"ప్రభుత్వం పై మెమో ద్వారా ఈ డైరెక్టరేట్‌కు ఒక స్కూటర్ లోన్ సాంక్షన్ చేసింది. అయితే మెమోలోని మూడో పేరాలో ఒక షరతును కూడా విధించింది. హెడ్ ఆఫీస్ మరియు ఉప కార్యాలయాలకు 30 : 70 నిష్పత్తిలో స్కూటర్ లోన్ వినియోగించవలసిందిగా అందులోని షరతు. దీని ప్రకారం ఈ మొత్తాన్ని ఒకరికే విడుదల చేసే అవకాశం ఎంత మాత్రం లేదు. ప్రభుత్వ ఉత్తర్వును తూ. చా. తప్పకుండా పాటించవలసి ఉన్నందున అదే నిష్పత్తిలో స్కూటర్ లోన్ విడుదల చేయడానికి అనుమతినివ్వవలసిందిగా కోరడమైనది.

అసలు మొత్తం ఒకరికి విడుదల చేసినప్పటికీ కొత్త స్కూటర్ కొనాలంటే అంతో —ఇంతో డబ్బును జత చెయ్యక తప్పదు. అటువంటి పరిస్థితిలో 30 : 70 నిష్పత్తిలో స్కూటర్ లోన్ సాంక్షన్ చేస్తే ఏమవుతుందో ఎవరైనా సులభంగా చెప్పగలరు.

కానీ 'షరతు' అనేసరికి అసిస్టెంట్ డైరెక్టర్, పి. డైరెక్టర్‌కు మరో ఆలోచన రాలేదు. 'ఎస్' అంటూ ఎండార్స్ చేసి వదిలేశారు. సరిగ్గా ఈ పరిస్థితుల్లో డైరెక్టర్ తన తెలివిని ఉపయోగించి ఎండార్స్ చెయ్యవలసి వుంది. అయితే వక్ర భాష్యానికి తన సమర్థనను జోడించి మరీ ఫైల్ వెనుకకు పంపించాడాయన.

డైరెక్టర్ సమర్థించిన విధానం ఇది. .

"పర్యవేక్షకుడు ఎంతో ఆలోచించి నిష్పక్షపాతంగా తీసుకున్న నిర్ణయం ఎంతో సముచితమైంది. అందరికీ ఇటువంటి ఆలోచన రావలసిన అవసరం ఎంతయినా వుంది. తీసుకున్న నిర్ణయాన్ని అప్రూవ్ చెయ్యడమైనది."

ఇదీ కథ.

"ఇందులో జోక్ ఏమీలేదు" అన్నాడు రావ్.

"లేకపోవడమేమిటి ?" క్రింది అధికారులకయితే పని తొందరలో ఏదో సమర్థన జోడించవచ్చు. ఒక ఉన్నతాధికారి విచక్షణా విచక్షణ జ్ఞానం లేకుండా అటువంటి నిర్ణయాన్ని సమర్థించడం కేవలం తెలివి తక్కువతనమే అవుతుంది" తడుముకోకుండానే అన్నాడు బ్రహ్మం.

"ఇందులో తెలివితక్కువ ఏముంది ?" అన్నాడు రావ్.

"ఎందుకు లేదు. ప్రాణం లోనిది కాబట్టి స్కూటర్ లోన్ ఆ విధంగా విభజించారు. అదే ఏ బర్రెనో, గొర్రెనో లేకపోతే గుర్రాన్నో విడుదల చేసుంటే ఏమయ్యేది ?" అన్నాడు బ్రహ్మం.

"ఏముంది 30 : 70 నిష్పత్తిలో దాన్ని విడుదల చేసుండేవారు. అంతే !'ట అన్నాడు రాజు.

"యా!" అన్నాడు బ్రహ్మం.

"అగ్రీడ్ !" అన్నారు అందరూ.

అయితే —హెడ్ ఆఫీస్ ఒక యూనిట్ అయితే ఉప కార్యాలయాలు ప్రతి జిల్లాకు ఉంటాయి. ఆ నిష్పత్తిలో ఒకవేళ స్కూటర్ లోన్ విడుదల చేసుంటే ఏమయ్యేదో వాళ్ళకింకా అర్థమయినట్లు లేదు.

అయినా ఇదంతా మొదలుపెడితే వాళ్ళు ఇళ్ళకు చేరడం సంగతి అటుంచి నాకు నిద్రాభంగం అవుతుంది. అందువల్ల ఈ విషయాన్ని మాత్రం నేను బయటపెట్టలేదు.

కనుక కథ అక్కడితో సుఖాంతమయ్యింది. ●